## బాలల హక్కులు, విద్యపై అవగాహన

వేములవాడ, డిసెంబర్ 7: చిన్నారులు పనిలో కాకుండా పాఠశాలలో ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి త్రివేణి అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులు, విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 14 ఏండ్ల లోపు బాల, బాలికలు విద్యనభ్యసించాలన్నారు. ఇందుకు ప్రత్యేకమైన చట్టం కూడా ఉందని వారికి వివరించారు. బాలికలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 10988, 181lను సంప్రదించాలని సూచించారు. వారి వివరాలను గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహాలు జరిపించడం నేరమన్నారు. ఎక్కడైనా 18 ఏండ్ల లోపు వారికి వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. బాలికలు, మహిళ పట్ల జరిగే హింస సహించరాదని, ఎవరైనా ఇలాంటి వాటితో బాధపడితే వెంటనే సఖీ నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. ఇందుకు సఖీ సెంటర్ ఎప్పుడూ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. బాధిత మహిళలకు న్యాయపరమైన అన్ని సేవలు ఉచితంగా అందిస్తామని భరోసా కల్పించారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్‌ఎం. రవీందర్, కేస్ వర్కర్ దీపిక, తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వింటర్ ఫ్లవర్స్‌డే



వింటర్ ఫ్లవర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 7: వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం వింటర్ ఫ్లవర్స్‌డే ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ విద్యార్థులకు వివిధ రకాల పూలు, వాటి రంగు, ఆకారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్యాణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ చోరీ కేసులో ఒకరికి ఏడాది జైలు

గాంధీ చౌక్, డిసెంబర్ 7: బైక్ చోరీ కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... ఈ ఏడాది ఆగస్టు 4న ఎల్లారెడ్డిపేటకు చెందిన జియారి నరేశ్ తన బైక్ చోరీ అయిందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బైక్‌ను దొంగిలించిన గంభీరావుపేటకు చెందిన శివరాత్రి శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ సతీష్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ శంకర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాడు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించారు.

## విద్యార్థులకు ప్లేట్ల వితరణ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 7: నారాయణపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అదే గ్రామానికి చెందిన జెల్ల తులసీదాస్, జెల్ల బాలనర్సయ్య వంద ప్లేట్లను వితరణ చేశారు. ఈసందర్భంగా వారిద్దరిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు ఏ. చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

- **బోనాలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
- **అమ్మవారిని దర్శించుకున్న కొండూరి రవీందర్‌రావు, తోట ఆగయ్య**

గంభీరావుపేట, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని మహాంకాళి, మహాలక్ష్మి, భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితులు అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని అన్ని కుల సంఘాలు బోనాలు తీసి ఆలయం వరకు ఊరేగింపు చేశారు. అనంతరం అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. సాయంత్రం అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.



గంభీరావుపేట: అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కొండూరి రవీందర్‌రావు



అనంతారంలో బొడ్రాయిని ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు

### అనంతారంలో బొడ్రాయి ఉత్సవాలు

ఇల్లంతకుంట, డిసెంబర్ 7: మండలంలోని అనంతారం గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామస్తులు బొడ్రాయిని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ అష్ట దిగ్బంధనం చేశారు. శుక్రవారం ఉదయం వరకు గ్రామంలోకి ఇతర గ్రామాల వారు రాకుండా రోడ్లపై కంచె ఏర్పాటు చేశారు. సర్పంచ్ చల్ల నారాయణ ఉత్సవ దేవతలకు పట్టు వస్త్రాలను అందజేశారు.

# మొక్కను నాటి.. అభిమానం చాటి



బోయినపల్లి: కొదురుపాకలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ ఉమాకొండయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు

బోయినపల్లి, డిసెంబర్7: బోయినపల్లి మండల కేంద్రంతో పాటు కొదురుపాక, నీలోజిపల్లి గ్రామాల్లో రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో, కొదురుపాక, నీలోజిపల్లిలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కత్తెరపాక ఉమాకొండయ్య మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కను నాటి ఐదేండ్లు అవుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సంతోష్‌కుమార్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అనుముల భాస్కర్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల సుధాకర్‌రావు, నాయకులు గుంటి శంకర్, కొండం నారాయణరెడ్డి ఉన్నారు.

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ వావిలాల శిరీష, W/o రాములు, మహాలక్ష్మి వీధి, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ ప్లాట్ నెం.లు: 14 & 15 లో భాగం దీని యొక్క విస్తీరం 245 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం'లు: 1791 & 1792, చెక్కపల్లి రోడ్డు, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: **Sd/- పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ కరంటోడ్ జమున, W/o దేవు, జగదంబ తాండ, దమ్మనపేట గ్రామం, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు మరియు దాని ఖాళీస్థలం H.No. 2-11, దీని యొక్క మొత్తం విస్తీరం 121 చ॥గ॥, జగదంబ తాండ, దమ్మనపేట గ్రామం, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: **Sd/- పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

### ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఎదురుగట్ల విష్ణు, S/o గంగారామ్, R/o. అనుపురం గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క ప్లాట్ నెంబర్లు 11 మరియు 12/1 దీని యొక్క విస్తీరం 355 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 6, అగ్రహారం, తెట్టకుంట గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 07-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: **Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్**
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.




రాజన్న దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కాగా పడమటి ద్వారానికి అడ్డంగా వాహనాలను నిలుపడంతో భక్తులు నడవడానికి ఇబ్బందిగా మారింది. కనీసం మెట్లు ఎక్కే పరిస్థితి లేకుండా వాహనాలు అడ్డంగా ఉండడంతో ప్రజలు స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-వేములవాడ, డిసెంబర్ 7

తూఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా మబ్బు కమ్మేసింది. అంతేకాకుండా పలు గ్రామాల్లో చిరుజల్లులు పడ్డాయి. దీంతో రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులపై టార్పాలిన్లు కప్పి ఉంచారు. రైతులు చేన్లలోని పత్తిని తీసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

-కోనరావుపేట, డిసెంబర్ 7

